
నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 4-1-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## ప్రధానమంత్రి మోదికి ఘనస్వాగతానికి ఏర్పాట్లు

### అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 3, మేజర్‌న్యూస్**

జనవరి 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనస్వాగతానికి ఏర్పాట్లు చేయాలని పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ తెలిపారు. ప్రధానమంత్రి మోది పర్యటన ఏర్పాట్లపై శుక్రవారం అనకాపల్లి జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్, శాసనసభ్యులు హాజరయ్యారు. సమావేశంలో పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారి ప్రధానమంత్రి మన ప్రాంతానికి వస్తున్నారని వారికి జిల్లా తరపున ఘనస్వాగతం పలకాలని తెలిపారు. సాంస్కృతిక బ్రందాల ప్రదర్శనలతో స్వాగత ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రజలకు అందించే ఆహారం నాణ్యతగా తయారుచేయాలని తెలిపారు. బస్సులు రవాణాకు ఎటువంటి యిబ్బందులు రాకుండా ముందుగానే పోలీసు శాఖ రూటు ఖరారు చేసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి చొరవతో జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేస్తుందని, ప్రధానమంత్రి దేశంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత ప్రాధాన్యత అనకాపల్లి జిల్లాకు యిచ్చి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు రెండులక్షల కోట్లు రూపాయలు పెట్టుబడులతో పరిశ్రమలు వస్తున్నాయని, పత్యక్షంగా పరోక్షంగా సుమారు డబ్బది వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడం జరుగుతుందని, దానివలన ఉద్యోగావకాశాలు పెరుతాయని తెలిపారు. త్వరలోనే జిల్లాకు అల్యూమినియం పరిశ్రమ రానున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమం విజయవంతం చేయాలని పార్లమెంటు సభ్యులు తెలిపారు. బస్సులు, బోజన ఏర్పాట్లు బాధ్యతలను జిల్లా రవాణా అధికారి, సివిల్ సప్లయి అదికారి, జిల్లా పంచాయతీ అధికారులకు అప్పగించడం జరిగిందని, రవాణా, బోజన ఏర్పాట్లకు సంబందించి మండల ప్రత్యేక అధికారులకు పర్యవేక్షణ భాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. మొత్తం కార్యక్రమం సమన్వయం చేసుకొనుటకు కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమవేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, శాసనసభ్యులు బండారు సత్యనారా యమూర్తి, సుందరపు విజయకుమార్, అర్బన్ పైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రోడ్డు డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఎ.పి.కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్, రెవిన్యూడివిజినల్ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారులు వి.వి.రమణ, షేక్ ఆయిషా, ఇతర అదికారులు, కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

## 7 నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

### ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్**

2025-26 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల (టారిఫ్) ప్రతిపాదనలపై జనవరి ఏడు, ఎనిమిది, పది తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీ ఈఆర్సీ) వారు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక(ఎఆర్ఆర్)పై ఏడు, ఎనిమిది తేదీల్లో విజయవాడ బృందావన్ కాలనీ లోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్ నుంచి, పదవ తేదీన కర్నూలు ఏపీఈఆర్సీ కార్యాలయంలో ప్రతీ రోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు నేరుగానూ, రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో వినియోగదారులు, అభ్యం తరదారులు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఏపీఈఆర్సీ చైర్మన్ (ఇన్ ఛార్జ్ ) ఠాకూర్ రామసింగ్ ఆధ్వర్యంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు చెప్పదలుచుకున్నవారు తమ సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం (ఎస్ఈ ఆఫీస్) లేదా డివిజన్ కార్యాలయం(ఈఈ ఆఫీస్) ద్వారా పాల్గొని అభిప్రాయాలు తెలియజేయ వచ్చన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏపీఈఆర్సీ రాష్ట్రవ్యాప్తంగా మూడు విద్యుత్ పంపిణీ సంస్థల కార్పొరేట్, సర్కిల్, డివిజన్ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాక్ పబ్లిక్ హియరింగ్ నిర్వహించారని తెలిపారు.

## ప్రధాని పర్యటన విజయవంతమయ్యేలా పటిష్ట ఏర్పాట్లు

### ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో ఇన్‌చార్జి మంత్రి వీరాంజనేయ స్వామి సమీక్ష



**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్**

ఈ నెల 8వ తేదీన జరిగే భారత ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఏర్పాట్లపై దిశానిర్దేశం చేసే నిమిత్తం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్ తో కలిసి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక దేశ ప్రధాని మొట్టమొదటి సారిగా రాష్ట్రానికి విచ్చేస్తున్నారని, మనందరికీ ఇదొక మంచి అవకాశమని పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు రెండు లక్షల మంది ప్రజలు కార్యక్రమంలో పాల్గొనున్నారని ఆ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు ఎక్కడ పార్క్ చేయాలి, ఏ జిల్లా నుంచి వచ్చిన వాహనాలు ఏ పార్కింగ్ ప్రాంతానికి చేరుకోవాలో ముందుగానే సమాచారం తెలపాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. పార్కింగ్ ఏరియాల్లో సీసీటీవీ కెమెరాలు, విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. రియల్ టైం లొకేషన్ సమాచారం ఉండేలా సీసీటీవీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధాన వేదిక వద్ద, రోడ్ షో జరిగే ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని చెప్పారు. అధికారులకు ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా ప్రధాని కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి, ప్రధాని పర్యటన షెడ్యూల్ గురించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, మిగతా 2లో



# పర్యాటక అభివృద్ధిలో తొలి అడుగు

### తాటిపూడి రిజర్వాయరులో సాహస జలక్రీడలు ప్రారంభం
### పూర్తిస్థాయి భద్రత ప్రమాణాలతో బోటింగ్ కు ఏర్పాట్లు
### పిపిపి విధానంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు :మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గంట్యాడ, జనవరి 3, మేజర్ న్యూస్ ,**

జిల్లా పర్యాటక అభివృద్ధిలో తొలి అడుగు పడిందని రాష్ట్ర సెర్ప్, చిన్నపరిశ్రమలు, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గంట్యాడ మండలంలోని తాటిపూడి రిజర్వాయరులో పర్యాటక అభివృద్ధిలో భాగంగా సాహస జలక్రీడలను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య(పిపిపి) విధానంలో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించాలని నిర్ణయించిందని, దీనిలో భాగంగా ఎన్.ఆర్.ఐ. సంస్థ వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ లో భాగంగా రిజర్వాయరులో తొలి దశలో వాటర్ ట్యాక్సీలు, స్పీడ్ బోట్లు ఏర్పాటు చేశారని, రెండో దశలో జలక్రీడలను ఏర్పాటు చేయనున్నారని, మూడో దశలో హౌస్‌బోట్లు, ఫ్లోటింగ్ కాటేజ్ లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో యీ సంస్థ ఇక్కడ బోటింగ్ ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన యువతకే తగిన శిక్షణ ఇచ్చి బోట్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతోందన్నారు. అమెరికాలో వుండే స్థాయిలో పూర్తిస్థాయి భద్రత ప్రమాణాలను పాటించి బోటింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో పర్యాటకుల కోసం రాత్రి వేళల్లో లైటింగ్ ఏర్పాట్లు, మరుగుదొడ్ల వంటి వసతులను కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. విశాఖ మీదుగా అరకు ప్రయాణించే పర్యాటకులకు బోటు రైడింగ్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. రిజర్వాయరు అవతల వున్న దిగువ కొండపర్త గ్రామ గిరిజనుల కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో బోటు సౌకర్యాన్ని కూడా త్వరలోనే పునరుద్దరించేందుకు చర్యలు చేపడతామని మంత్రి వెల్లడించారు. ప్రాజెక్టుకు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరుతో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన రోజే పర్యాటక అభివృద్ధికి నాంది పలకడం ఎంతో ఆనందదాయకమని మంత్రి చెప్పారు. తాటిపూడి ప్రాజెక్టు యీ మిగతా 2లో

## మీకోసంకు హాజరు కాకపోతే షోకాజ్ నోటీస్

### పి.జి.ఆర్.ఎస్ కు 52 అర్జీలు :జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, జనవరి 3, మేజర్‌న్యూస్**

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేధికలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. కె. పద్మలతతో కలసి వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 52 వినతులను స్వీకరించారు. జిల్లా అధికారులు కొంత మంది మీకోసం కార్యక్రమానికి హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముందస్తు అనుమతి లేకుండా మీకోసంకు శాఖాధికారులు గైరుహాజరైతే షోకాజ్ నోటీస్ జారీ చేస్తామని హెచ్చరించారు. పదే పదే పునరావృ తమవుతున్న ఫిర్యాదులు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులతో మాట్లాడి పునరావృతమవుతున్న ఫిర్యాదులపై తీసారు. హుకుంపేట మండలం గూడ సర్పంచ్ కంబిడి సరోజిని కుమారి లకేపుట్టు గ్రామంలో ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, గ్రామాలో సిసి రోడ్లు నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధి వంతాల నాగేశ్వరరావు జిల్లాలోని బొర్రా గుహాలు, అరకు వ్యాలీ, చాపరాయి గెడ్డ, వంజంగి మేఘాల కొండ, కొత్తపల్లి జలపాతం తదితర పర్యాటక ప్రాంతాలలో తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. అనంతగిరి మండలం చిలకల గెడ్డ పంచాయతీ దాసరి తోట గ్రామానికి చెందిన పంచలజన్ని జమ్మన్న దొర, పి. ఎరుకులు తదితరులు విద్యుత్తు సౌకర్యంతో వ్యవసాయ బోరు మిగతా 2లో



## పర్యాటక ప్రాంతాల్లో సౌకర్యాలు గుర్తించండి

### 'చలి' అరకు ఉత్సవ్ ఏర్పాట్లు వేగవంతం చేయండి :జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, జనవరి 03: జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలలో ఉన్న సౌకర్యాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ చాంబర్ నుండి పర్యాటక రంగంపై నిర్వహించిన విసి లో కలెక్టర్ మార్లాడుతూ, పర్యాటక ప్రాంతాలలో ఎంట్రీ ఫీజులు, స్టాల్స్ ఫీజులు ఎవరు కలక్ట్ చేస్తున్నారన్న దానిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పంచాయతి రాజ్, ఐటిడిఎ, పంచాయతీలు, రెవిన్యూ, సంఘాలు, తదితర సంస్థలు చేస్తున్న వసూళ్ళలో ఆ మొత్తం క్రెడిట్ అవుతున్న ఖాతాలు, వారు కల్పిస్తున్న లైటింగ్, త్రాగు నీరు, మరుగుదొడ్లు, రిఫ్రెషింగ్ కౌంటర్లు లాంటి సేవలు, తదితర విషయాలపై పూర్తి నివేదికలు అందించాలని, నెల రోజులలో వాటిని క్రమబద్దీకరించాలని ఆదేశించారు. త్వరలో చలి పేరుతో నిర్వహించనున్న అరకు ఉత్సవంకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మూడు రోజుల పాటు భారీగా నిర్వహించనున్న అరకు ఉత్సవ్ కు వివిధ రాష్ట్రాల నుండి గిరిజన కళాకారులను తెప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మణిపూర్, ఒడిష, తెలంగాణా, పాండిచేరి, తదితర రాష్ట్రాల నుండి గిరిజన సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మారథాన్, కార్నివాల్, బొర్రా నుండి అరకు వేదిక వరకు ప్రొఫెషనల్స్ తో సైక్లింగ్, మొక్కలు నాటే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచి0చారు. అరకు ఉత్సవ్ బ్లాగ్ ఏర్పాటు చేసి ప్రోమో తో పాటు ఎప్పటికప్పుడు కార్యక్రమాలను అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ఈవెంట్లకు సంబంధించి క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని, ప్రోమో మిగతా 2లో

## సావిత్రిబాయి పూలేకు మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఘన నివాళి




**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్**


భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, స్థానిక ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఘన నివాళులు అర్పించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్షించే నిమిత్తం కలెక్టరేట్ మీటింగు హాలుకు విచ్చేసిన మంత్రి అక్కడ ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి ఆమె అందించిన సేవలను అందరూ గుర్తు చేసుకున్నారు.

## శంబర జాతరలో ఏనుగు కొండకు ప్రత్యేక భద్రత


### ఆ ప్రదేశంలో గజ ఈతగాళ్లను ఏర్పాటుకు కలెక్టర్ చర్యలు

**మక్కువ, జనవరి 3, మేజర్‌న్యూస్**

ఈనెల 27 , 28, 29 తేదీల్లో జరగనున్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ను పురస్కరించుకొని ఏనుగు కొండకు ప్రత్యేక భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం విశేషం. శ్రీ పోలమాంబ అమ్మవారి చరిత్రతో ముడిపడి



ఉన్న సమీప ఏనుగు కొండకు ప్రత్యేక భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతర సమయంలో ఏనుగు కొండ ను సందర్శించిన భక్తులకు ఏ విధమైన ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా గజ ఈతగాలను నియమించాలని కలెక్టర్ ఆదేశించడం విశేషం. శ్రీ పోల మాంబ అమ్మవారి చరిత్రతో ముడిపడి ఉన్న ఏనుగు కొండ అమ్మవార చెరువుకు ఆనుకుని ఉన్నది. జాతర సమయంలో భక్తులు తాకిడి అధికంగా ఉండవచ్చు అన్న ముందస్తు చర్యలో భాగంగా కలెక్టర్ ఏనుగు కొండ సందర్శించే భక్తులు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఏనుగు కొండ సందర్శించే భక్తులకు ఏ విధమైన ప్రాణాపాయ నష్టం జరగకుండా గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించడం విశేషం. ఏనుగు కొండకు అనుసరించి గోముఖీ స్పిల్ వే రెగ్యులేటర్ జలాశయం కలిగి ఉండడంతో జాతరకు వచ్చే భక్తులు ఏనుగు కొండను దర్శించిన సందర్భంలో గోముఖీ స్పిల్ వే రెగ్యులేటర్ జలాశయం ద్వారా ప్రాణాపాయం కలగకూడదు అన్న ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా కలెక్టర్ ఈ విధమైన చర్యకు ఉపక్రమించడం పలువురు అభినందిస్తున్నారు.



# రెండు ఎంపీటీసీలు వైయస్సార్ ఖాతాలోకి.!

## సొసైటీ ఎన్నికలతో బట్ట బయలైన విభేదాలు.! ఒక సొసైటీ పరిదిలోనే రెండు ఎంపీటీసీలు ఔట్.!

## కూర్చున్న కొమ్మనే నరుక్కున్న టిడిపి.! చర్యకు ప్రతి చర్య తప్పదని హెచ్చరిక.! వైసిపి బలోపేతానికి ఆ పార్టీ నేతలు సన్నద్ధం.!

మెరకముడిదాం జనవరి 3 మేజర్ న్యూస్: అదేంటో గాని అందరిదీ ఒకదారి ఉలికి పిట్టది ఒక దారి అన్నట్లుగా ఉంటాయి మెరకముడిదాం టిడిపి రాజకీయాలు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇదే పందాను అవలంబించి మండలంలో ఘోరపరాజయం పాలయ్యింది. అయితే అదే పరిస్థితి మండలంలో తెలుగుదేశం పార్టీ కోరి తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. ఆ పార్టీలో సీనియర్లకు విలువలు లేవు. అప్పుడు వచ్చిన వారికి అడ్డుగమ్మి అన్నట్లుగా పాలకులు వ్యవహార శైలి ఉందని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం వైఎస్ఆర్ పార్టీ వీటన్నిటినీ కేస్ చేసు కుంటున్నట్లు సమాచారం. ఇదే క్రమములో వైఎస్ఆర్ పార్టీ గతంలో చేసిన తప్పలను తెలుసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండగా, టిడిపి లో మాత్రం కొలువుల కొట్లాట మొదలైంది. గతంలో టిడిపి లో ఇటువంటి చేదు అనుభవాలు ఉన్నా, అవి పరిమితంగానే ఉండేవి. అందరి మాట చెల్లుబాటు అయ్యేది. ఎవరు అవునన్నా! కాదన్నా! పాలకులతో త్రిమూర్తులు కూర్చొని, ఆ త్రిమూర్తుల మాటే ఇప్పుడు చెల్లుబాటు అవుతోందని కేడర్కు తెలిసిపోయింది. కనీసం ఒక పంచాయతీ సర్పంచ్ కు కూడా విలువ లేకుండా పొయింది. వారి సిఫార్సులను పక్కన పెట్టేయడమే ఇందుకు తార్కాణం. ఇద్దరు ముగ్గురు చెప్పిందే వేదంలా భావిస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా చెప్పాలంటే త్రిమూర్తులుగా పిలవ బడ్డ వీరు ముందు రోజు అధినాయకత్వం ను కలిసి ఆ మరుసటి రోజు ఏమి తెలియనట్లుగా మరుసటి రోజు అధిష్టానం ఆమోదం కోసం అందరినీ వెంటబెట్టుకొని వెళుతుంటారు. మండలంలో నాలుగు సొసైటీలకు పేర్లను ఎంపిక చేసిన విధానమే ఉదాహరణగా చెప్పవచ్చు. మరుసటి రోజు ఏమీ తెలియదన్నట్లు కలరింగ్ ఇవ్వడము తోనే పాలకులు అసలు విషయం



బట్ట బయలై పోయింది. ఇలాంటి పనులు చేస్తున్న వీరితో వేగడం కన్నా, మనసు చంపుకొని టిడిపిలో కొనసాగడం అవసరమా ! అంటూ మరి కొందరు బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. భయంకో, భక్తికో ప్రస్తుతం టిడిపి క్యాడర్ బయటికి రాకుండా ఉన్నా ! ఈ అసమ్మతి స్థానిక సంస్థల ఎన్నికలు నాటికి లావాలా పెళ్ళు ఉబుకుతుందని తెలుస్తోంది. ఇదంతా బలంగా భావిస్తున్న వారు వెనక్కి తిరిగి చూసుకుంటే అసలు విషయాలు అర్థమై పోతాయని పలువురు సూచిస్తున్నారు. ఇప్పటి నుంచి ఎదిరించి చేసింది ఏముందని అనుకున్న వారు లేక పోలేదు. వీరందరూ స్థానిక సంస్థల ఎన్నికలు నాటికి ముప్పేట దాడికి సిద్ధంగా ఉన్నారని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఒక్క సొసైటీ పరిధిలోనే రెండు పంచాయితీలలో టిడిపికి ప్రాతినిథ్యం ఉండకుండా చేసేందుకు అసమ్మతులుఇప్పటినుంచే సమాయత్తం అవుతున్నా రంటే మరి మండలం లో పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. శాసనసభ ఎన్నికల నాటి నుండి నేటి వరకు టిడిపి నాయకత్వం అహంభావానికి పోయి తాను కూర్చున్న కొమ్మునే నరుక్కునే వరకు తెచ్చుకుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సేమ్ టూ సేమ్ శాసనసభ ఎన్నికల ముందు వైఎస్ఆర్ పార్టీ చేసిన తప్పిదాలను ఇప్పుడు తెలుగుదేశం పార్టీ చేస్తుందని ఇదంతా టీడీపీ పాలకుల స్వయంకృపారాధం గానే భావిస్తున్నారు. బెల్లం దగ్గర బెల్లం దగ్గర చీమలు చేరినట్లు అధికారం ఉందని గత్యంతరం లేని పరిస్థితిలో టిడిపిలో కొనసాగుతున్న వారూ లేక పోలేదు. ఇదంతా బలమని అనుకుంటే పొరపాటే అన్న వారూ ఉన్నారు. నివురు గొప్ప నిప్పులా లోలోన విషం కక్కుతున్న వీరందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులకు తామేంటో నిరూపించుకుని టిడిపిని చావు దెబ్బకొట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. రాగల కార్యం గంధర్వులు తీరుస్తారని పురాణాల్లో వినుంటాం. కాకపోతే పాలకుల కు జరగ బోయే కార్యంనకు స్థానిక సంస్థల ఎన్నికలే బుద్ధి చెబుతాయనడం అతిశయోక్తి కానే కాదు.

## ప్రధాని పర్యటన విజయవంతమయ్యేలా పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

భద్రతాపరమైన చర్యల గురించి సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. జిల్లా ప్రతినిధులు పర్యటన విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

**రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం మరువలేనిది : మంత్రి వీరాంజనేయ స్వామి**

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేనిదని దానికి కృతజ్ఞతగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రధాన మంత్రికి ఘనమైన ఆత్మీయ స్వాగతం పలకాలని మంత్రి వీరాంజనేయ స్వామి సూచించారు. ఇప్పటికే పలు ప్రాజెక్టుల సాకారంలో తోడ్పాటు అందిస్తున్న కేంద్రం ఈ నెల 08వ తేదీన జరిగే కార్యక్రమం నుంచి సుమారు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో కూడిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో మంత్రుల కమిటీని కూడా నియమించామని, ఈ నెల 05వ తేదీన ఆ బృందం జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను సమీక్షిస్తుందని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇదొక సువర్ణావకాశమని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అందరం సమన్వయంతో వ్యవహరించి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. సమావేశం అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల నిర్వహణ సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్, ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, జీవీఎంసీ కమిషన్ పి. సంపత్ కుమార్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధిలో తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతానికి రావడంలో స్వర్గీయ బుచ్చి అప్పారావు కృషి ఎంతో వుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వానికి గ్యాప్ ఫండింగ్ వచ్చినపుడు సామాజికంగా నిధుల సమీకరణ చేపట్టడం ద్వారా ఆ లోటును పూడ్చి ప్రాజెక్టును సుసాధ్యం చేయడంలో తోడ్పాటు అందించారని చెప్పారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించడంతోపాటు స్థానికులకు ఉద్యోగవకాశాలు కల్పించేలా ప్రాజెక్టును రూపొందించడం యీ ప్రాంతానికి ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. తూర్పుకాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్విని మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతాన్ని మరిపించే రీతిలో ఇక్కడ రిజర్వాయరులో పర్యాటకులకు వసతులు కల్పించడంపై హర్షం వ్యక్తంచేశారు. జిల్లాలో ఇటువంటి రిజర్వాయరు వున్నందుకు గర్వపడుతున్నట్టు చెప్పారు. అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్‌లో భాగంగా పర్యాటకుల భద్రతకు అన్ని చర్యలు చేపట్టామని నిర్వాహక సంస్థ వాటర్ స్పోర్ట్స్ సింపుల్ కార్యనిర్వహణ అధికారి జి.పాపారావు చెప్పారు. అమెరికాలో వాటర్ స్పోర్ట్స్ నిర్వహణలో వున్న అనుభవంతో తెలంగాణ, ఒడిశా, ఏపిలో తమ సంస్థ ఈ రంగంలో పలు ప్రాజెక్టులు నిర్వహిస్తోందన్నారు. పర్యాటకుల భద్రత కోసం లైఫ్ బ్యాగ్స్, లైఫ్ జాకెట్స్ తదితర భద్రత చర్యలన్నీ చేపడుతున్నట్టు చెప్పారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వాటర్ స్పోర్ట్స్ పేర్కొన్న ప్రమాణాల మేరకు ఆ సంస్థ నుంచి లైసెన్స్ పొందిన వారినే నియమించామన్నారు. రెండు సీట్లు గల బోట్లు రెండు, నాలుగు సీట్లు గల పెడల్ బోటు ఒకటి, ఐదు సీట్ల బోటు ఒకటి, 10 సీట్లు గల బోటు ఒకటి, 16 సీట్ల వాటర్ ట్యాక్సీ ఒకటి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పర్యాటకుల కోసం ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు బోట్లలో పర్యటించే అవకాశం వుంటుందని చెప్పారు. బోటును బట్టి రూ.100, రూ.150, రూ.200గా టికెట్ ధరలను నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి కొండలరావు, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ జగన్నాథం, జలవనరుల శాఖ ఇ.ఇ. వెంకటరమణ, జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మీకోసంకు హాజరు కాకపోతే షోకాజ్ నోటీస్

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసారు. జి.కె. వీధి మండలం రింతాడ, అమ్మవారి ధార కొండ, వంచుట్టు గ్రామాలకు కలిపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డి. మోహన్ బాబు, సి.హెచ్. గంగా భవాని తదితరులు కోరారు. కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయతీ గుడ్ల పల్లి గ్రామం శ్మశాన వాటికకు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, ఐసిడి ఎస్ పి.డి. ఎన్. సూర్య లక్ష్మి, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్, జిల్లా ఖజానాధికారి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాల్లో సౌకర్యాలు గుర్తించండి


(మొదటి పేజీ తరువాయి)

తయారు చేసి విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇవిధ కళారూపాలు వారి వారి డ్రెస్ లలో ఉండాలని, ఫుడ్ కోర్ట్స్, అమ్యూజ్మెంట్, టూరిజం బ్రోచర్లు, ట్రైబల్ ఫేషన్ షో, యోగ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా హాట్ ఎయిర్ బెలూన్, పారా మోటరింగ్ లాంటి సాహస క్రీడలు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చిన అతిదులకు వసతి, భోజనం, రవాణా, వారికి జ్ఞాపికలు మొదలగు అంశాలపై దృష్టి సారించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ విసిలో కలెక్టర్ చాంబర్ నుండి సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ పద్మ లత, వర్చువల్ విధానంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, టూరిజం డివిజినల్ మేనేజర్ పి. జగదీశ్వర రావు, అల్లూరి సీతారామరాజు స్మారక మ్యూజియం క్యూరేటర్ డా. శంకర్ రావు, జిల్లా టూరిజం అధికారి జి. దాసు, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు రవాణా భత్యం విడుదల

బాడంగి. జనవరి 3. (మేజర్ న్యూస్)

బాడంగి పిఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో 3నుండి 10వ తరగతి వరకు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఒక్కొక్కరికి రవాణా భత్యం 3000 చొప్పున 11మంది విద్యార్థులకు,ఎస్కార్ట్ అలవెన్సు 3000 చొప్పున 6గురు విద్యార్థులకు వారి బ్యాంకు ఖాతాలకు వెండార్ కోడ్ ద్వారా జమ చేశారని అంతేకాకుండా దివ్యాంగ బాలికలు 21 మందికి స్టైఫండ్ ఒక్కొక్కరికి 2000 చొప్పున వారి బ్యాంకు ఖాతాలకు జమచేయబడతాయని ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది కావున ప్రతిఒక్కరు పాఠశాలలో చేరి ప్రభుత్వం సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు బాడంగి ఎంపిటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు,ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు,దివ్యాంగ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాం

## పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్



పార్వతీపురం, జనవరి 03,మేజర్ న్యూస్ :పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ జనవరి 03న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించినారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) సంబధిత ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు



గాజువాక, మేజర్ న్యూస్: శాంతినగర్ కాలనీలో కొలువై ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసంలో పాశురం పురస్కరించుకొని స్వామివారికి ఈకే చారి దంపతులు హారతి రూపంలో దీపాలు వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు సత్యనారాయణ ఆచార్యులు మాట్లాడుతూ 19వ పాశురం, విశేష పాశురం దీనినే దీప పాశురం అంటారని అన్నారు. ఈరోజు భక్తులందరూ దీపాలు వెలిగించి స్వామివారికి హారతి రూపములో చూపించాలన్నారు. అనంతరం స్వామివారికి ప్రధాన అర్చకులు తిరుప్పావై చదివి వినిపించరు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఈ కే చారి , ఆలయ కమిటీ సభ్యులు సాయిబు నాయుడు, నరసింగరావు మాస్టారు, సత్యనారాయణ, కృష్ణారావు, గురునాథ్, సోమశేఖర్, మేడిశెట్టి ఉమామహేశ్వరావు, మోహిని, నాగలక్ష్మి, భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై చర్యలు తీసుకున్న జోనల్ చైర్మన్ దొర



విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ , జనవరి 3 :విజయనగరం జిల్లాలో మెంటాడ మండలం గురమ్మవలస గ్రామ సమీపంలో శుక్రవారం ఆర్టీసీ బస్సు బోల్తా పడ్డ ప్రమాదంపై విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు ఆయన డి ఎ టీ ఎం అప్పలనారాయణ, ఈడి విజయ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడి ప్రమాదం జరగడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ ప్రయాణికులకు అత్యవసరంగా చికిత్స అందించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రికి తీసుకెళ్లే దగ్గర నుంచి వారికి చికిత్స అందించే వరకు ఆర్టీసీ అధికారులు అన్నీ దగ్గరుండి చూడాలని జోన్ చైర్మన్ సూచించారు. మిగతా ప్రయాణికులకు ఎవరికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యస్థానాలకు చేరేలా ఏర్పాట్లు చేయాలని చైర్మన్ దొర ఆదేశించారు.

# డ్వాక్రా మహిళలు ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక

## వెలుగు బ్యాంకర్లతో సమావేశము నిర్వహించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం జనవరి 3 మేజర్ న్యూస్: వెలుగు డిపార్ట్మెంట్ మరియు బ్యాంకర్స్ తో స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్వాక్రా గ్రూపులు సభ్యులు తీసుకుంటున్న రుణాలు వారికి ఎంతవరకు ఉపయోగకరంగా ఉంటున్నాయో వారిని ప్రశ్నించారు. మహిళలను ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నియోజవర్గంలోని మండలాల్లో ఎన్ని గ్రూపులు ఉన్నాయో, వారు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తున్నారా అని బ్యాంకర్స్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణాలు వారికి ఆదాయం వచ్చేలా చిన్న తరహా పరిశ్రమలు పెట్టడానికి ప్రోత్సహించాలని అన్నారు.

సభ్యులకు సబ్బులు, షాంపులు, క్యాండిల్స్, పసుపు పొడి వంటి వివిధ ఉత్పత్తుల తయారీపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ పరిశ్రమలలో తయారుచేసిన వస్తువులను బ్రాండింగ్ చేసి, ఆన్లైన్ ద్వారా మరియు సూపర్ మార్కెట్లలో అమ్మే విధంగా ప్రోత్సాహం అందించాలని అన్నారు. వెలుగు డిపార్ట్మెంట్ బ్యాంకర్లు సమన్వయంతో డ్వాక్రా గ్రూప్



సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సూచనలు ఇచ్చారు. ఈ సమావేశం లో వెలుగు ఏరియా కో ఆర్డినేటర్, ఏ పి ఎమ్ లు, నాలుగు మండలాల ఎస్ బి ఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

## ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనాలి..ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ

నర్సీపట్నం జనవరి 3 మేజర్ న్యూస్: 2025-26 ఆర్థిక సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు మరియు రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ వ్యక్తిగతంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారు 07-01-2025, 08-01-2025 తేదీలలో ఎ-కన్వెన్షన్ సెంటర్, బృందావన్ కోలనీ, విజయవాడ నుండి మరియు 10- 01-2025 తేదీలో సమావేశ మందిరం, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయం, కర్నూలు నుండి నిర్వహిస్తున్నారు. బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ ఉదయం 10.30 గం. నుండి మధ్యాహ్నం 01.00 గం. వరకు వ్యక్తిగతంగా మరియు మధ్యాహ్నం 2.00 గం. నుండి సాయంత్రం 4.30 గం. వరకు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో జరుగుతుంది అని ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తెలిపారు.

ప్రజలు తమ అభిప్రాయాలను / అభ్యంతరాలను / సూచనలను వ్యక్తిగత హాజరు ద్వారా గాని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గాని తెలియజేయవచ్చు. ఇందుకోసం చీఫ్ జనరల్ మేనేజర్, రెగ్యులేటరీ అఫైర్స్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్., విశాఖపట్నం వారి దగ్గర ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యతా క్రమంలో గౌరవ విద్యుత్ నియంత్రణ మండలి వారు పిలవడం జరుగుతుంది.కొత్తగా నమోదు చేసుకోదలచిన వారు దగ్గరలోని విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో లేదా సర్కిల్ కార్యాలయంలో వారి పేరు మరియు ఏ విధంగా పాల్గొంటారో నమోదు చేసుకోవచ్చును. ముందుగా నమోదు చేసుకున్న వారిని అనుమతించిన తరువాత కొత్తగా నమోదు చేసుకున్న వారికి సమయానుసారం గౌరవ విద్యుత్ నియంత్రణ మండలి వారిచే అవకాశం కల్పించబడుతుంది.



## మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే

### - జనసేన నాయకులు గురాన అయ్యలు



విజయనగరం, మేజర్న్యూస్ : మహిళల విద్యను ప్రోత్సహించి అందుకోసం చారిత్రక పోరాటం నడిపిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని జనసేన నేత గురాన అయ్యలు కొనియాడారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలు మాత్రమే కాదని.. ఆమె రచయిత్రి, కవయిత్రి, సామాజిక కార్యకర్తగా కుల, మత, లింగ బేధాలు లేకుండా సమాజంలోని మహిళలు, బడుగు బలహీన వర్గాల బాగు కోసం శక్తివంచన లేకుండా ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు ఎంటి రాజేష్, ఎం.పవన్ కుమార్ ,అడబాల వేంకటేష్ నాయుడు , పృథ్వీ భార్గవ్, జి. శ్రీనివాసరావు , కంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అమర్నాథ్‌ను కలిసిన నీలి ఉదయ్



మద్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి నీలి ఉదయ్, మద్దిలపాలెం వైసీపీ పార్టీ ఆఫీసు నందు మాజీ మంత్రి అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నీలి ఉదయ్ అమర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయ్ తో పాటు 41 వ వార్డు వైసీపీ అధ్యక్షులు మైకేల్ రాజు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పి హెచ్ సి ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కరరావు**

**వైద్యసేవల వివరాలను డాక్టర్ సాగర్ వర్మను అడిగి తెలుసుకున్న డిఎం హెచ్ఓ**



గరుగుబిల్లి, జనవరి 3, మేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని పార్వతీ పురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రమును శుక్రవారం తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మను అడిగి తెలుసుకున్నా రు. గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలు గురించి డి ఎం హెచ్ ఓ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలు రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బం దికి పలు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం డి ఎం హెచ్ ఓ భాస్కరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించా లని పేర్కొన్నారు. పి హెచ్ సి లో అధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ కుమా ర్ వైద్యాధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ, హెచ్ వి చితాడ ఉదయ కుమారి, దాసరి మృత్యుంజయ రావు, తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**మీభూమి మీహక్కు పేరుతో రెవెన్యూ సదస్సులు**

**మండల తహసిల్దార్ పి బాల వెల్లడి**

**పాల్గొన్న సర్పంచ్ అల్లు అప్పల నాయుడు...**

గరుగుబిల్లి , జనవరి 3, మేజర్ న్యూస్: గ్రామాల్లో రైతులకు సంబం ధించిన భూముల సమస్యలు పరి ష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోదని మండల తహసిల్దార్ పి బాల వెల్లడిం చారు. మండల పరిధిలోని కొంకడి వరం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను



పరిష్కరించాలన్నది రెవెన్యూ సదస్సులు యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులకు సంబంధించిన భూ సమ స్యలుపై వినతులు అందజేయాలని తహసిల్దార్ పి బాల కోరారు. రెవె న్యూ సదస్సుల్లో అందజేసిన విన తులు మరియు, ఫిర్యాదులను ప్రభుత్వం నిర్దేశించిన సమయం లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని తెలిపారు. ఈకా ర్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, మండల రెవెన్యూ పరిశీలకులు ఎస్ శ్రీనివాసరావు, సర్వేయర్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , జనవరి 03 : రాష్ట్రంలో రహదారులు, త్రాగునీరు, విద్యుత్ మొదలగు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మౌలిక సదుపాయాల విషయంలో ఈ ఆరునెలల పాలనలో అద్భుత ఫలితాలను సాధించామని చెప్పారు. అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. స్థానిక సోనియానగర్‌లో సుమారు రూ.5.19 కోట్ల ఖర్చుతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం మంత్రి కొండపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, అభివృద్ధికి విద్యుత్ అత్యంత కీలకమని పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో సుమారు 7000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు ముఖ్యమంత్రి చంద్రాబాబు ఒప్పందం చేసుకుంటే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దుచేసి, రాష్ట్రాన్ని విద్యుత్ లోటులోకి నెట్టిందని చెప్పారు. దీనివల్లే గత రెండేళ్లు విపరీతంగా విద్యుత్ కోతలు పెరిగిపోయాయన్నారు. ఆర్ఈసి నుంచి రుణం తీసుకొని విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసే అవకాశం ఉన్నా, అప్పటి ప్రభుత్వం దృష్టిపెట్టకుండా పూర్తిగా నిర్వీర్యం చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకాలవల్ల వినియోగదారులపై భారాలు పడ్డాయని, విద్యుత్ బిల్లులు పెరిగిపోయాయని అన్నారు. పరిశ్రమలపైనా విద్యుత్ భారం విపరీతంగా పెరిగిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని చెప్పారు. ఈ ఆరునెలల్లోనే కొత్తగా ఎంఓయు చేసుకోవడమే కాకుండా గ్రీన్ పవర్, సోలార్ పవర్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. కేవలం విద్యుత్ రంగంలోనే కాకుండా రహదారులు నిర్మిస్తున్నామని, త్రాగునీటి సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. పోలవరం శరవేగంగా నిర్మాణం జరుగుతోందని, సుమారు రూ.80వేల కోట్ల ఖర్చుతో పెన్నా నీటిని రాయలసీమకు తరలించేందుకు ప్రతిపాదనలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితీ విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, సోనియానగర్‌లో నిర్మించిన ఈ సబ్‌స్టేషన్ వల్ల టిడ్కో కాలనీతోపాటు, వైఎస్ఆర్‌నగర్, గాజులరేగ తదితర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హాయంలో వేణుగోపాలపురం వద్ద 220 కెవి సబ్‌స్టేషన్ మంజూరయ్యిందని, ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రక్కన పడేసిందని చెప్పారు. సుమారు రూ.200 కోట్లు ఖర్చు అయ్యే ఈ సబ్‌స్టేషన్‌కు ఇటీవలే



తమ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు. ఇది పూర్తయితే విజయనగరం, గజపతినగరం నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, భోగాపురం విమానాశ్రయానికి బ్యాకప్‌గా పనిచేయడమే కాకుండా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి ప్రయోజం చేకూరుతుందని చెప్పారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి, ఎపిఈపిడిసిఎల్ సూపరింటిండెంట్ ఇంజనీర్ ఎం.లక్ష్మణరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఈఈలు పి.త్రినాధరావు, పి.హరి, ఎడిఈలు, డిఈలు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం అవసరం

### ప్రజా విజయం పార్టీ వ్యవస్థాపకులు షణ్ముఖరావు

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : దేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అవసరమని,అంబేద్కర్ ఆశయ సాధనకు మేమంతా కృషి చేస్తామని ప్రజా విజయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పి.షణ్ముఖరావు అన్నారు. అంబేద్కర్ కూడలిలో గల ప్రజా గ్రంథాలయంలో శుక్రవారం ప్రజా విజయం పార్టీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ప్రజా విజయం పార్టీ వ్యవస్థాపకులు షణ్ముఖరావు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా ప్రజా విజయం పార్టీ ఆవిర్భవించిందని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజా విజయం పార్టీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి,న్యాయవాది డాక్టర్ పైల రమేష్ రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో అంబేద్కర్ పై మాట్లాడిన తీరు బాధాకరంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని అనగదొక్కేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా వచ్చిన పదవులు అనుభవిస్తూ, అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు.ప్రజాస్వామ్యవస్థను కాపాడుకోవాలంటే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ఇందుకోసం ప్రజలంతా సంఘటితమవ్వాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా విజయం పార్టీ కార్యదర్శి సిహెచ్ బంగారు రాజు, మహిళా సంఘం కన్వీనర్ జి.భవాని, ప్రజా సంఘాల నాయకులు సోము మురళీమోహన్, కెల్ల సత్యం, శిరాపు శ్రీనివాసరావు,రేగెటి సంతోష్, గరుగుబిల్లి వినయ్ బాబు,పెంట సంతోష్,గండి బోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### శాసనసభ్యులు బోనెల విజయచంద్ర

పార్వతీపురం, జనవరి 03, మేజర్ న్యూస్ :విద్యార్థులు తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని, అటువంటి వాటికి నాంది పలికి అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలని పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర అభిలషించారు. శుక్రవారం పట్టణంలోని డీవివిఎం స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని సెల్ ఫోన్ ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసి, సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్ లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ఉండే ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని, విద్యార్థులను ఇంజినీర్లుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని,ఉపాధ్యాయులను కోరారు. ప్రపంచంలోని ప్రతీది సైన్స్ పైనే ఆధారపడి ఉందని, అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం మన ముందున్న




సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని తెలిపారు. జిల్లాలో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని, వాటిని విడనాడి విజ్ఞానాన్ని నమ్ముకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన ఇంజినీర్లు, వైద్యులు ప్రపంచ దశా దిశనే మారుస్తున్నారని, ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాకు దోహదపడాలని, దేశానికి జిల్లా విద్యార్థులు అంబాసిడర్లుగాను, సైంటిస్టులు గాను ఎదిగి మార్స్ నే జయించాలని కోరారు.

## మహిళా పోలీసు కానిస్టేబులు ఉద్యోగాల నియామక ప్రక్రియ ప్రారంభం



విజయనగరం క్రైం , మేజర్ న్యూస్ : స్టైఫెండరీ మహిళా పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధించినఅభ్యర్థులకు పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ ప్రారంభమైనట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శుక్రవారంతెలిపారు.జనవరి 3న నిర్వహించిన 4వ రోజు పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలకు 550 మంది మహిళా అభ్యర్థులుహాజరుకావాల్సి ఉండగా, 314 మహిళా అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు.నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో,పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీవకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత స్వయంగా పర్యవేక్షించారు.మహిళా అభ్యర్థులకు జనవరి 4, 6వ తేదీల్లో పోలీసు పరేడ్ గ్రౌండులో పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలునిర్వహిస్తామన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి. ,పి.ఈ.టి. పరీక్షలను నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని నియమించామని జిల్లా ఎస్పీవకుల్ జిందల్ తెలిపారు.అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్నఅభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమతించామన్నారు.

ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, బరువులను నిర్ధారించి, అర్హత సాధించిన మహిళాఅభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, డిఎస్పీలుయూనివర్స్, ఎం.వీరకుమార్, ఎస్. బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, నా పలువురుపలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన "ఎన్.బి. ఎ 'పై అవగాహన సదస్సు




మద్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్.బి.ఎ (నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎసిలీరేషన్) పై ఇంజనీరింగ్ ఉపాధ్యాయులకు అవగాహన నిర్వహించబడినది. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్స్ "ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్" మరియు హెచ్. ఓ.డి, డా,, ఎస్ రామనారాయణ రెడ్డి ప్రొఫెసర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఈయన ఇంజనీరింగ్ అధ్యాపకులకు సిఓ–పిఓ మ్యాపింగ్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్.బి.ఎ కి కావలసిన నూతన విద్యా విధానాలలో వచ్చిన మార్పులను క్షుణ్ణంగా వివరించారు. ఇంజనీరింగ్ అధ్యాపకులకు సీఓ– పిఓ మ్యాపింగ్ పై శిక్షణ ఇచ్చి మెళు కువలు తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుకు కళాశాల ఐ.క్యు.ఏ.సి ( ఇంటర్నేషనల్ క్వాలిటీ యాశ్యురేన్స్ సెల్) ఆద్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా. జి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా,,జీ.వి ప్రదీప్ వర్మ, డిన్ అకాడమిక్ డా,,డీ.శాంతారావు, ఐ.క్యు.ఎ.సి కో–ఆర్డినేటర్ సిహెచ్. బి.ఆర్ శ్రీకాంత్ వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి

**సర్పంచ్ అల్లు అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ**

**కొంకడివరలో గ్రామపంచాయతీ గ్రామసభ నిర్వహణ**

**పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావు**




గరుగుబిల్లి, జనవరి3, మేజర్ న్యూస్: గ్రామపంచాయతీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను తయా రు చేయడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావు అన్నారు.మండల పరిధిలోని కొంకడివరం గ్రామ పంచా యతీకి సంబంధించిన గ్రామసభను శుక్రవారం సర్పంచ్ అల్లు అప్పల నాయుడు అధ్యక్షతన నిర్వహించా రు. ఈసందర్భముగా గ్రామపంచా యతీ కార్యదర్శి వైకుంఠరావు మాట్లాడుతూ అందరి ఆమోదము తో గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. గ్రామ పంచాయతీలో సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిం చేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు మాట్లా డుతూ గ్రామ పంచాయతీలో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఈకార్యక్రమలో బడే త్రినాధరావు, వోలేటి జనార్ధననాయుడు, గ్రామ సచివాల య సిబ్బంది పూడి మన్మధరావు, ఆశ వర్కర్ రుత్తల విజయ తదితరు లు పాల్గొన్నారు.

## అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

### సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు జి రాధాకృష్ణ

గొలుగొండ మేజర్ న్యూస్. కుల మతాల చిచ్చులు పక్కనపెట్టి బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శం తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా సమితి సభ్యులు, ఏఐ వైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు జి రాధాకృష్ణ అన్నారు. శు క్రవారం పప్పుశెట్టిపాలెం అంగన్వాడి కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి రాధాకృష్ణ కుమార్తె అభిజ్ఞ శ్రీ పుట్టినరోజు వేడుకలను చిన్నారుల మధ్య



సావిత్రిబాయి పూలే జయంతి రోజున నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య కులమత బేధాలు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన గ్రామ స్వరూపిని అని అన్నారు ఆధునిక విద్యా ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 184 8 జనవరి 1న పూణేలో మొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అన్నారు కుల వ్యవస్థకు పితృ స్వాయానికి వ్యతిరేకంగా శూద్రుల అప్రశిష్యుల మహిళ ల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించాలన్నారు నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని తెలిపారు సమాజంలో కులతత్వం పురుషాతిదిత్యత ధారణలు అనేక మంది పండిత మేధావులందరికీ కూడా హామీ కేవలం జ్యోతిరావు పూలే భారీగా మాత్రమే తెలిసిఅని కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్యార్థికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అంగన్వాడీ సిబ్బంది శ్యామ్ కుమారి జ్యోతి రామలక్ష్మి భారతి సిహెచ్ చిన్నారి వార్డు మెంబర్ కుంచాలక్ష్మి చిన్నారులు పాల్గొన్నారు

# నీతి ఆయోగ్ అభివృద్ధి పనులు వేగవంతం



పార్వతీపురం, జనవరి 3, మేజర్ న్యూస్ : నీతి అయోగ్ సంయుక్త కార్యదర్శి కె.ఎస్. రాజీమన్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ఆశావహ జిల్లాగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రణాళిక పై వివరంగా సంయుక్త కార్యదర్శి తో చర్చించారు. ఆశావహ జిల్లాలో భాగంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ హబ్ సెంటర్ , గ్రామ విజ్ఞాన కేంద్రాల వివరాలను తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తున్న విధానానికి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు.

# హైందవ శంఖారావం జయప్రదం చెయ్యండి!




విశాఖపట్నం, జనవరి 3, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆధీనంలో నుంచి దేవాలయాలను, హిందూ ధార్మిక సంస్థలను విముక్తి చేయాలనే విశ్వహిందూ పరిషత్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 5వ తేది ఆదివారం విజయవాడ ఎస్ఎల్వి లైలా గ్రీన్ మెడోస్ గన్నవరం విమానాశ్రయం కేసరపల్లి వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైందవ శంఖారావం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హైందవ శంఖారావం విశాఖ మహానగర్ కన్వీనర్ అన్నే బాబ్జీ పిలుపు నిచ్చారు. శుక్రవారం గురుద్వార జంక్షన్ వద్ద గల స్మార్ట్ ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్, ముస్లిం తదితర మైనారిటీ ప్రార్థనా సంస్థల మీద ప్రభుత్వాలకు లేని పెద్దరికం హిందూ దేవాలయాల మీద, ధార్మిక సంస్థల మీద ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న ఏయూ రిటైర్డు ప్రొఫెసర్ విశ్వనాథం మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థ ల్లో పనిచేస్తున్న ఇతర మతస్తులను వేరే శాఖలకు మార్చి వారి స్థానంలో హిందువులను నియమించా లన్నారు.

హిందూ దేవాలయాలు, ధార్మిక సంస్థలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తం చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగించే విధంగా చట్ట సవరణ చేయాలని విశ్వ హిందూ పరిషత్ ప్రారంభించిన జాతీయోద్యమంలో భాగంగా దీన్ని నిర్వ హిస్తున్నా మన్నారు. ఈ హైందవ శంఖారావానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 5 లక్షల మంది హిందువులు హాజరవుతారని భావిస్తున్నా మన్నారు. వీటికి తగ్గ అన్ని ఏర్పాట్లు చకా చకా జరుగుతున్నా యన్నారు. ఈ సమావేశాల్లో విహెచ్పి జాతీయ స్థాయి నాయకులు, పలువురు సాధు సంతులు, మఠాధి పతులు, పీఠాది పతులు పాల్గొంటారన్నారు.

# ఆరోగ్య పరీక్షలుకు వచ్చిన వారి వివరాలు రికార్డ్ లో నమోదు చేయాలి

### జిల్లా ప్రోగ్రాం అధికారి టి జగన్మోహన్ రావు



పార్వతీపురం,డిసెంబర్3, మేజర్ న్యూస్ : ప్రయివేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో బాగంగా పట్టణంలో కొత్తగా ప్రారంభించిన కుటుంబ్ ఐవిఎఫ్ ఫెర్టిలిటీ క్లినిక్ ను వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు శుక్రవారం వైద్య బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఆరోగ్య శాఖ నిర్దేశించిన ప్రమాణాలు,చెక్ లిస్ట్ ప్రకారం ఉండాల్సిన వైద్య పరికరాలు,మౌలిక సదుపాయాల నిర్వహణ తీరు పరిశీలించారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన అర్హతా పత్రాలు,సర్టిఫికెట్లు,డాక్యుమెంట్స్ తనిఖీ చేశారు. క్లినిక్ లో తనిఖీలకు అవసరమైన పరికరాల లభ్యత ,రికార్డుల నిర్వహణ పరిశీలించారు. బయోమెడికల్ వ్యర్థ నిర్వహణ ఏర్పాట్లు, టాయిలెట్ల నిర్వహణ పరిశీలించారు. ఆరోగ్య అంశాలకు



సంబంధించి గోడ పత్రికలను ప్రదర్శించాలని సూచించారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య పరీక్షలకు వచ్చిన వారి పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఆసుపత్రి ఆవరణ,పరిశుభ్రత తీరు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఐఎమ్ఎ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ వై. వివేక్, జిల్లా ఆరోగ్య కార్యాలయ డిప్యూటీ డెమో లు వై.యోగీశ్వర రెడ్డి,వి.సన్యాసిరావు,ఈఓ సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# త్వరలో పార్వతీపురంలో ఇన్నోవేషన్ హబ్

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, జనవరి 3, మేజర్ న్యూస్ : నీతి ఆయోగ్ ప్రకటించిన ర్యాంకింగుల్లో ఆశావహ జిల్లాగా పార్వతీపురం నిలిచినందున రూ.3 కోట్లు నిధులు విడుదలయ్యాయని, ఆ నిధులతో త్వరలో పార్వతీపురంలో ఇన్నోవేషన్ హబ్ ను నిర్మించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యార్థులకు తెలిపారు. ఈ హబ్ లో ఫిజిక్స్, మ్యాథ్స్, ప్లానిటోరియం వంటివి రాబోతున్నాయని, తప్పకుండా విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.స్థానిక డీవివిఎం స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన ముగింపు కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, పాఠశాల విద్యార్థులు రూపకల్పన చేసిన సృజనాత్మక విజ్ఞాన ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా వ్యవస్థ చాలా బాగుందని, పదవ తరగతి ఉత్తీర్ణతలో గత రెండేళ్లుగా జిల్లా రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిందని, ఈసారి కూడా ముందంజలో ఉండాలని కోరారు. ప్రథమ స్థానంలో జిల్లాను నిలిపేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. తనకు ఫిజిక్స్ అంటే చాలా ఇష్టమని, ఉపాధ్యాయ వృత్తిలో కూడా తాను ఫిజిక్స్ బోధించినట్లు గుర్తుచేశారు. ప్రపంచంలో అన్నీ సైన్స్ తోనే ముడిపడి ఉన్నాయని, ప్రశ్నించే తత్వంతోనే సైన్స్ మొదలవుతుందని గుర్తుచేశారు. ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవాటుగా చేసుకోవాలని, సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పారు.సైన్స్, మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీలపై పట్టు సాధించాలని, దీనివల్ల సృజనాత్మకత పెంపొందుతుందన్నారు.

### నేడు కొత్తకోట జూనియర్ కాలేజీ విద్యార్థులకు

# మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



రావికమతం,జనవరి 3 మేజర్ న్యూస్: ఈనెల 4వ తేదీ శనివారం నాడు కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ప్రారంభించనున్నారని ప్రిన్సిపాల్ సత్యవతి శుక్రవారం తెలిపారు జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే దీనిలో భాగంగా కొత్తకోట జూనియర్ కాలేజీ లో 234 మంది విద్యార్థులకు అవసరమైన మధ్యాహ్న భోజన పథకం అమలు కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పంపిణీ చేస్తామన్నారు.

# అర్ధరాత్రి చలికి వణుకుతున్న అభాగ్యులను ఆశ్రయం కల్పిస్తున్న ఏ. యూ.టీ. డి




సీతమ్మ ధార జనవరి 3(మేజర్ న్యూస్ ): ప్రతి ఏడాది ఈ చలికాలంలో ప్రతి రాత్రి నగరంలోని ముఖ్యమైన జంక్షన్ లలో నిరాశ్రయులైన అభాగ్యులను ఏయూటిడి మేనేజర్ భాస్కరరావు, సిబ్బంది వెళ్ళి కలుస్తూ ఏయూటీడి జీవియంసి షెల్టర్ హోంల గురించి చెప్పి అర్హులయిన వృద్ధులను, ఒంటరి మహిళలలను, మానసిక రోగులను తీసుకుని వచ్చి ఆశ్రయం కల్పిస్తున్నారు. నిన్నటి రాత్రి సందర్శనలో కలుసుకున్న అభాగ్యులు వీరు.

# దశాబ్దాల నాటి భూ సమస్యను పరిష్కరించండి

### -రెవెన్యూ సదస్సులో పద్మాపురం రైతులు వినతి

పాచిపెంట, జనవరి 3, మేజర్ న్యూస్: మండలంలోని పద్మాపురం రెవిన్యూ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పద్మాపురం రెవెన్యూ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న దశాబ్దాల నాటి భూ సమస్యను



పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పాచిపెంట వీరం నాయుడు (చినబాబు), నల్లి గోవిందరావు ఆధ్వర్యంలో రైతులు తహసిల్దార్ డి. రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సుమారు ఐదు వేల ఎకరాల భూమిని 3000 మంది రైతులు సాగు చేస్తున్నారని, గతంలో ఈ భూములకు సంబంధించి వన్ బిల తో పాటు రిజిస్ట్రేషన్లు కూడా జరిగేవు అన్నారు. అయితే కొంతమంది వ్యక్తులు ఈ భూములు ఇనాం భూములని చెప్పి కోర్టుకు వెళ్లడం వలన, కోర్టు నుంచి ఎటువంటి తీర్పు




రాకుండానే రెవెన్యూ అధికారులు మాత్రం 2014 నుంచి వన్ బి ఇవ్వడం నిలిపివేశారు అన్నారు. దీని మూలంగా రిజిస్ట్రేషన్ లు కూడా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాతల కాలం నుంచి తాము సాగు చేస్తున్న భూములకు వన్ బి లు రెవెన్యూ అధికారులు ఇవ్వని మూలంగా ప్రభుత్వం నుంచి రైతులకు వస్తున్న రాయితీలు అందడం లేదన్నారు. అంతేకాకుండా బ్యాంకుల సైతం రుణాలు ఇచ్చే పరిస్థితి లేదని, ఈ భూ సమస్య సకాలంలో పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి. ప్రమీల స్థానిక సర్పంచ్ బడ్నాన వీరయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎస్పీ

పార్వతీపురం, జనవరి 03, మేజర్ న్యూస్ :సూర్య నేటి దిన పత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను పార్వతీపురం జిల్లా కలెక్టర్ఏ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్. వి. మాధవ్ రెడ్డి చేతులు మీదుగా క్యాలెండరు ను కలెక్టర్ కార్యాలయంలో, ఎస్పీ కార్యాలయం లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు ఎస్పీ మాట్లాడుతూ ప్రజల పక్షాన,ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేసి పరిష్కారం చూపే పత్రిక సూర్య జాతీయ పత్రిక అని పత్రిక సేవలను కొనియాడారు. ప్రజా సమస్యలు పట్ల రాజీలేని పోరాటం చేస్తూ పత్రిక



విలువలును కాపాడుతూ అహర్నిశలు శ్రమించి ప్రజలు కు మంచి కథానాలు ప్రచారం చేస్తూ అనేకమందికి స్ఫూర్తి గా నిలిచేలా చేసిన పత్రిక యాజమాన్యం కు, ప్రోత్సహించినసంపాదకీయులకు,ఎల్లప్పుడూ పాటకుల కోసం కష్టపడుతున్న డెస్క్ సిబ్బందికి, సూర్య పాటకులకు వారు శుభాకాంక్షలు తెలియజేసారు.రాబోయే రోజులలో మరిన్నిమంచి కథానాలు ప్రచురించిప్రజా సమస్యలు పై కీలక పాత్ర



పోసించాలని సిబ్బంది ని కోరారు.నైతిక విలువలు తో కూడిన సమాచారం న్ని అందిస్తారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో సూర్య విజయనగరం, పార్వతీపురం జిల్లా ల ఇంచార్జి పి. శ్రీనివాస రావు, యం.ఎస్ .ఎన్. రాజు,పార్వతీపురం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎస్. ఎస్. నాయుడు, రూరల్ రిపోర్టర్ రవీంద్రపండా, పాలకొండ రిపోర్టర్ వెంకటరమణ కలెక్టర్, ఎస్ పి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సింగినబంధ గ్రామంలో రెవిన్యూ సదస్సు బహిష్కరణ

### రెవిన్యూ అధికారులు తీరుపై నిరసన వ్యక్తం చేసిన జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు

భీమునిపట్నం, జనవరి 03, మేజర్ న్యూస్ : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, సింగనబంధ గ్రామంలో శుక్రవారం నిర్వహించవలిసిన రెవెన్యూ సదస్సుని స్థానిక రైతులు,ప్రజాప్రతినిధులు భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు, సర్పంచ్ గాడు వెంకటనారాయణ సదరు రెవిన్యూ సదస్సును బహిష్కరించి వెళ్లిపోయారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూసదస్సులును భీమునిపట్నం రెవిన్యూ అధికారులు బాధ్యాతరహితముగా వ్యవహారిస్తు ఉదయం 9 గంటలుకు జరగాల్సిన రెవిన్యూసదస్సు 11.30 గంటలుకు కూడా



నిర్వహించలేదు మరియు ఏ ఒక్క రెవిన్యూ అధికారి కూడా మీటింగు కు రాకపోవడంతో రైతులు నిరసనలు తెలుపుతూ మీటింగ్ నుండి వెళ్లపోయారు. సింగనబంధ గ్రామ రెవిన్యూ పరిధిలో గతంలో నిర్వహించిన రీ సర్వే లో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని రైతులు వాపోతున్నారు. ఒకరి భూమి మరొకరి పేరు మీద రావడంతో రెవిన్యూ అధికారులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎల్ పీమ్ నెంబరు ఐదుగురు పదిమంది రైతులకు జాయింట్ గా ఇవ్వడంతో రైతులు గందరగోల పరిస్థితుల్లో ఉన్నారు ఎన్నిసార్లు రెవిన్యూ అధికారులుకు మొర పెట్టుకున్న రైతుల సమస్యలు ను పరిష్కరించక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు రెండు నెలల కిందట గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతులు పెట్టుకున్న ఒక్క ధరఖాస్తు ను కూడా రెవిన్యూ అధికారులు పరిష్కరించక పోవడంతో రెవెన్యూ అధికారులు పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు రైతులు సమస్యలు ను పరిష్కరించకపోతే అలాంటప్పుడు మళ్లీ రెవెన్యూ సదస్సులును పెట్టి మాకు ఏమి న్యాయం చేస్తారని రైతులు వాపోతున్నారు.రైతులు గతంలో పెట్టుకున్న ధరఖాస్తులును వారి యొక్క భూ సమస్యలు పరిష్కరం చేసి అప్పుడు రెవిన్యూ సదస్సులును నిర్వహించాలని భీమిలి జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు సర్పంచ్ గాడు వెంకటనారాయణ నిరసన వ్యక్తం చేసి మీటింగ్ నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశు గణాభివృద్ధి సంగం ఛైర్మన్ మరియు భీమిలి జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు సర్పంచ్ గాడు వెంకటనారాయణ గాడు తాతినాయుడు, గాడు వెంకటరావు, కేబుల్ వెంకట్రావు మరియు సింగమబంధ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలి

### పార్వతీపురం మన్యం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కనకదుర్గ

జనవరి 3, గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్) : అంగన్వాడి సిబ్బంది విధుల నిర్వహణలో అలక్ష్యం వహించకుండా సక్రమంగా విధులను నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ టి.కనకదుర్గ తెలిపారు. శుక్రవారం ఆమె భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి సంబంధిత కార్యాలయపు రికార్డులను, స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడి సూపర్వైజర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలను విధులను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. తమ ప్రాజెక్టు పరిధిలో ఉన్న సెక్టార్లలో సూపర్వైజర్లు అంగన్వాడి కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేయాలన్నారు. ఎక్కడైనా అంగన్వాడి కేంద్రాల్లో సిబ్బంది తప్పులు చేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆమె భద్రగిరి ప్రాజెక్టు కార్యాలయంలో కార్యాలయం రికార్డులను స్టాకు రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈమె వెంట సూపర్వైజర్లు శ్రీదేవి తదితరులు ఉన్నారు.



# పల్లె నిద్రతో సమస్యలు గుర్తింపు



పార్వతీపురం రూరల్ జనవరి 3 ( మేజర్ న్యూస్): పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని డోకి సేలా గ్రామంలో గల గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహంలో ప్రత్యేక అధికారి కనకారావు సందర్శించి, అనంతరం శుక్రవారం గ్రామంలో పర్యటించే పలు సమస్యలను గుర్తించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల యొక్క హాజరు వారికి అందుతున్న పౌష్టికాహార వివరాల్లో అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి కష్టసుఖాలను ఆరా తీశారు.

# తాటిపూడి రిజర్వాయర్‌కు బుచ్చి అప్పారావు పేరు పెట్టడం హర్షనీయం

### రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు

### తాటిపూడి జలాశయం నిర్మాణానికి విశేష కృషి చేసిన బుచ్చప్పారావు



గరుగుబిల్లి, జనవరి3, మేజర్ న్యూస్: తాటిపూడి రిజర్వాయర్ పేరును గొర్రెపాటి బుచ్చి అప్పారావు తాటిపూడి జలాశయంగా పునరుద్ధ రిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. మండ ల పరిధిలోని నాగూరు గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొప్పల వెలమ జాతి ముద్దుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తాటిపూడి జలా శయం నిర్మాణానికి విశేష కృషి చేసిన గొర్రెపాటి బుచ్చి అప్పారావు పేరును పునరుద్ధరించడం పట్ల రాష్ట్రంలో ఉన్న కొప్పల వెలమ సోదరులంతా హర్షం వ్యక్తం చేస్తు న్నారని మధుసూదనరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈసంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు,రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ బాబుకు, జలవనరులు శాఖామాత్యులు నిమ్మల రామానా యుడుకు, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చంనాయు డు, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు, ఎస్ కోట శాసనసభ్యులు కోళ్ల లలితకుమారికి ఈసందర్భంగా మధుసూదనరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాఠశాలలు అభివృద్ధికి యాజమాన్య కమిటీలు కృషి చేయాలి

## ఎంపీపీ పైలరాజు



రావికమతం జనవరి 3 మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు విధానపరమైన సూచనలు ఇవ్వాలని ఎంపీపీ పైల రాజు కోరారు. స్థానిక ఐసిడి ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండలంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు, యాజమాన్య కమిటీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా స్థాయి మెరుగుకు యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.కమిటీలు క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్దేశించిన కోర్సులు సకాలంలో పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులను చైతన్యవంతులు చేయాలని కోరారు. అలాగే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండిఓ వెంకన్న బాబు మాట్లాడుతూ నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం , త్రాగునీరు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రమం తప్పకుండా యాజమాన్య కమిటీల సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం పాఠశాల నిర్వహణకు అందజేస్తున్న నిధులు వివరాలు, విద్యార్థుల హాజరు, విద్యా స్థాయిలో వెనుకబడ్డ విద్యార్థుల వివరాలు తెలియజేయాలని సూచించారు.

# ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని ఆందోళన

నెల్లిమర్ల, జనవరి 3, మేజర్ న్యూస్: నెల్లిమర్ల నగర పంచాయతీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్ అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలతో పాటు విద్య, వైద్య ఖర్చులు, ఇంటి అద్దెలు పెరిగాయని అందుకు అనుగుణంగా జీతాలు మాత్రం పెంచడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కుటుంబం బతకాలంటే కనీసం రూ 26 వేలు ఉండాలని ఐఎల్ఓ చెబుతుంటే ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కనీసం పారిశుధ్య కార్మికులతో సమానంగా ఇంజనీరింగ్ కార్మికులకు బేసిక్ వేతనం రూ 21 వేలు, టెక్నికల్ వేతనం రూ 24500 చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్, వయోపరిమితి పెంపు, మట్టి ఖర్చులు పెంపు జీవో తక్షణమే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం నాయకులు శ్రీను, పైడిరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# సైన్స్‌తోనే అభివృద్ధి: ఎమ్మెల్యే

## మూఢనమ్మకాలు వదిలి విజ్ఞానాన్ని చూడాలి



పార్వతీపురం రూరల్ జనవరి 3 (మేజర్ న్యూస్): నేటి అధునాతన యుగంలో కూడా జిల్లాలో ఏదో ఒక మూల మూఢనమ్మకాలు రాజ్యమేలుతుండడం బాధాకరమని, నేటి యువత, విద్యార్థులు చైతన్యం సైన్స్ ను మరింత అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేయాలని కేవలం సైన్స్ మూలంగానే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. సైన్స్ మూలంగానే సమాజాన్ని అభివృద్ధి పథంలో ఉంచగలమని ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలు వదిలి విజ్ఞానం వైపు అడుగులు వేయాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావు అధ్యక్షతన స్థానిక డివిఎంఎం పాఠశాలలో శుక్రవారం జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో ఆయన సందర్శించారు. విద్యార్థులు తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని, అటువంటి వాటికి నాంది పలికి అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు.. విద్యార్థుల్లో ఉండే ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని, విద్యార్థులను ఇంజినీర్లుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, ఉపాధ్యా యులను కోరారు. ప్రపంచంలోని ప్రతీది సైన్స్ పైనే ఆధారపడి ఉందని, అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం మన ముందున్న సంగతిని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని సైన్సును మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ప్రతి అంశం సైన్స్ తో ముడిపడి ఉందని గాలిలో ఎగిరే విమానం నుంచి నీటిపై తేలే ఆడే స్టీమర్ల నుంచి రయ్యిని దూసుకుపోయే బుల్లెట్ ట్రైన్ నుంచి ప్రతిదీ సైన్స్ తోనే జరుగుతుందని తెలిపారు. మన ఇంజినీర్లు, వైద్యులు ప్రపంచ దశా దిశనే మారుస్తున్నారని, ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని అన్నారు.. రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాకు దోహదపడాలని, దేశానికి జిల్లా విద్యార్థులు అంబాసిడర్లుగాను, సైంటిస్టులు గాను ఎదిగి మార్స్ నే జయించాలని కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను గత రెండేళ్లుగా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపారని, అలాగే ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోగలిగితే శాస్త్రవేత్తల్లో కూడా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా కొత్తదనం తెలుసుకొని, మీలోని ప్రతిభా పాటవాలను వెలికితీయాలని అన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, మీలో ఉన్న ప్రతిభకు మీరే కారకులన్న సంగతిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని, మీరు చేసే అద్భుతాలే ప్రపంచస్థాయిలో గుర్తింపునిస్తాయని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పార్వతీపురం మన్యం జిల్లా పేరు మారుమ్రోగిందని, ఇటువంటి ప్రదర్శనల ద్వారా మరింత ముందుకు వెళ్లాలని, జిల్లా స్థాయిలో కూడా ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించేందుకు విద్యాశాఖ కృషి చేయాలని సూచించారు. 15 మండలాలకు చెందిన 45 విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి, వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# మన విత్తనం - మంచి విత్తనం

### జిల్లా ప్రకృతి వ్యవసాయ - అసోసియేట్ (ఎన్.ఎఫ్.ఏ) జి.అన్నపూర్ణ



గుమ్మలక్ష్మీపురం, జనవరి 3, (మేజర్ న్యూస్). రైతులు విత్తనాలు నాటేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ గొళ్ళు అన్నపూర్ణ తెలిపారు. శుక్రవారం గుమలక్ష్మీపురం మండలం,దుడ్డుకల్లు పంచాయితీ, లోవ లక్ష్మీపురం గ్రామం లో కొండగొర్రి బృందావతి మరియు ఇద్దరి రైతులు క్షేత్రాలలో ఖరీఫ్ లో నవధాన్యాలు విత్తనాలు కోసం( సీడ్ బ్యాంక్) అందుబాటులో వుండే విధంగా వేయడం జరిగినదన్నారు. ఆర్.ఎస్.కె ద్వారా కట్టెలు, జీలుగ, పిల్లి పెసర ,విత్తనాలు రైతులకు సబ్సిడీ లో అందుబాటులో దొరుకుతాయని, మిగిలిన విత్తనాలు మినుము, పెసర, ఆముదం, నువ్వులు, రాగులు ,జొన్నలు ,సజ్జలు, బెండ,ఆవాలు , బీర, ఆనప తదితర విత్తనాలు బయట కొనుగోలు చేయకుండా తమ గ్రామంలో పండించుకొని తొలకరి వర్షాలు పడినప్పుడు నేరుగా సుమారు 30 రకాలు విత్తనాలు 1 ఎకరాకు, 12నుంచి15 కేజీలు వేసుకోవాలని అన్నారు. దీని వలన భూమిలో అన్ని రకాల పోషకాలు , ప్రధాన పంటకు లభిస్తాయిని ,అలాగే రబీలో ఇలా పంటలు వేసుకోవడం వలన భూమి పైన నేరుగా ఎండ తగలకుండా కాపాడుతుందన్నారు. 365 రోజులుభూమి పైన ఏదో ఒక పంటతో కప్పి ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కొండ గొర్రి పైడమ్మ , పాడి సోమమ్మ ,సిబ్బంది ఎంటి లంక నరసింహ, మండల ఇంచార్జీ ఏం.సీతారాం,ఎన్. గౌరి శంకర్ ,సురేష్ పాల్గొన్నారు.

# జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

తగరపువలస, జనవరి 03, మేజర్ న్యూస్ : స్థానిక జి.వి. ఎం. సి. ప్రాథమిక పాఠశాల లో సావిత్రి భాయ్ పూలే గారి జయంతి సందర్భంగా జరిగే జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయి ను లైన శ్రీమతి ఎల్. భవాని, శ్రీమతి జె. ఈశ్వరమ్మ లకు శుభాకాంక్షలు తెలియజేసి చిరు సత్కారం చేయడం జరిగింది, ఈ కార్యక్రమం నకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సి.హెచ్. అమర్నాథ్ నేతృత్వం వహించగా , చాత్రోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# నెల్లిమర్లలో 5, 6 తేదీల్లో గురుకులాల స్పోర్ట్స్ మీట్



నెల్లిమర్ల, జనవరి 3, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల జోన్-1 ఆటలపోటీలు నెల్లిమర్లలోని ఎంజేపీఎపి బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీబీ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జోన్-1 లోని విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన 14 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటార న్నారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్, రన్నింగ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.

# అనారోగ్యం పాలైన రోగికి వైద్యం చేయించిన ఏ. యూ. టీ. డి



సీతమ్మ ధార జనవరి 3(మేజర్ న్యూస్ ): పోలీసుల ఇచ్చిన సమాచారంతో ఆరాధన ను 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా పట్టుకున్నట్లు ఏయూటీడి కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. ఈమె ఖైనీ గుట్కాలకు బాగా అలవాటు పడింది. మూడు నెలలు టీ.యస్.ఆర్ షెల్టర్లో పెట్టి ట్రీట్మెంట్ ఇచ్చాక కుటుంబ సభ్యులకు అప్పగించడానికి నేరుగా సొంతూరు శ్రీకాకుళం పంపించడం జరిగింది. అక్కడ గ్రామస్థులు ఇచ్చిన సమాచారం ప్రకారం తన తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయారని, ఆరాధన గత 20 ఏళ్ళుగా మానసిక రోగంతో భాదపడుతుందని, ఆరేళ్ళ పాటు విశాఖ ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో కూడా చికిత్స చేయించారని, భర్త వదిలేసి వెళ్లిపోయాడని, సోదరుడు పూర్తిగా ఆల్కహోలిక్ అయిపోయాడని, ఈ అమ్మాయి గ్రామంలో ఒంటరిదై తిరుగుతా ఉంటే ఒక చర్చి పాస్టర్ చేరదీసి వైజాగ్ లో ఉంటున్న సోదరి దగ్గరకు పంపించాడని చెప్పారు. గ్రామస్థులు నుండి గార్డియన్ సత్యవతి నెంబర్ తీసుకుని మరలా వైజాగ్ లో ఈమెను అప్పగించడం జరిగింది. ఈ అమ్మాయి ఆరు నెలల క్రితం పారిపోయిందని జీవియంసి హోంలోనే ఉంచమని సత్యవతి గారు కోరారు. అలా కుదరదని చెప్పి ఏదయినా క్రిష్టియన్ హోమ్స్ లోనే వసతి చూడమని సలహో ఇచ్చినట్లు ప్రగడ వాసు తెలిపారు.

# భూసమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు మీభూమి మీహక్కు పేరుతో రెవెన్యూ సదస్సులు

### మండల తహసిల్దార్ పి శ్రీనివాసరావు భూసమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సు.. పాల్గొన్న పాకలపాడు మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న

గొలుగొండ జనవరి 3, మేజర్ న్యూస్: గ్రామాల్లో రైతులకు సంబం ధించిన భూముల సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోదని మండల తహసిల్దరు పి శ్రీనివాసరావు వెల్లడించారు. మండల పరిధిలో పాకలపాడు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలన్నది రెవెన్యూ సదస్సులు యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులకు సంబంధించిన భూ సమస్యలుపై వినతులు అందజేయాలని తహసిల్దార్ పి శ్రీనివాసరావుకోరారు. రెవె న్యూ సదస్సుల్లో అందజేసిన విన తులు మరియు, ఫిర్యాదులను



ప్రభుత్వం నిర్దేశించిన సమయం లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని తెలిపారు. ఈకా ర్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న మా గ్రామంలో గ్రామ కంట స్థలాలు ప్రభుత్వ స్థలాలు మరియు చెరువులు ఆక్రమణ గురైందని వారి నుండి ప్రభుత్వ స్థలాలను గ్రామ కంట స్థలాలను చెరువులను కాపాడాలని మండల రెవెన్యూ అధికారి వారికి వినతపత్రములు అందజేసినారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కిల్లాడి వెంకటరమణ బొడ్డు సత్యనారాయణ రిపోర్టర్ శ్రీనివాసరావు వంటాకుల అప్పలనాయుడు కోనేటి శ్రీనివాసరావు తదురులు ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొని ఉన్నారుపరిశీలకులు ఎస్ శ్రీనివాసరావు, సర్వేయర్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు

# రెండు ఎంపీటీసీలు వైయస్సార్ ఖాతాలోకి.!

**సొసైటీ ఎన్నికలతో బట్ట బయలైన విభేదాలు.! ఒక సొసైటీ పరిధిలోనే రెండు ఎంపీటీసీలు ఔట్.!**

**కూర్చున్న కొమ్మనే నరుక్కున్న టిడిపి.! చర్యకు ప్రతి చర్య తప్పదని హెచ్చరిక.! వైసిపి బలోపేతానికి ఆ పార్టీ నేతలు సన్నద్ధం.!**

మెరకముడిదాం జనవరి 3 మేజర్ న్యూస్: అదేంటో గాని అందరిదీ ఒకదారి ఉలికి పిట్టది ఒక దారి అన్నట్లుగా ఉంటాయి మెరకముడిదాం టిడిపి రాజకీయాలు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇదే పందాను అవలంబించి మండలంలో ఘోరపరాజయం పాలయ్యింది. అయితే అదే పరిస్థితి మండలంలో తెలుగుదేశం పార్టీ కోరి తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. ఆ పార్టీలో సీనియర్లకు విలువలు లేవు. అప్పుడు వచ్చిన వారికి అడ్డుగమ్మి అన్నట్లుగా పాలకులు వ్యవహార శైలి ఉందని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం వైఎస్ఆర్ పార్టీ వీటన్నిటినీ కేస్ చేసు కుంటున్నట్లు సమాచారం. ఇదే క్రమములో వైఎస్ఆర్ పార్టీ గతంలో చేసిన తప్పులను తెలుసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండగా, టిడిపి లో మాత్రం కొలువుల కొట్లాట మొదలైంది. గతంలో టిడిపి లో ఇటువంటి చేదు అనుభవాలు ఉన్నా, అవి పరిమితంగానే ఉండేవి. అందరి మాట చెల్లుబాటు అయ్యేది. ఎవరు అవునన్నా! కాదన్నా! పాలకులతో త్రిమూర్తులు కూర్చొని, ఆ త్రిమూర్తుల మాటే ఇప్పుడు చెల్లుబాటు అవుతోందని కేడర్కు తెలిసిపోయింది. కనీసం ఒక పంచాయతీ సర్పంచ్ కు కూడా విలువ లేకుండా పొయింది. వారి సిఫార్సులను పక్కన పెట్టేయడమే ఇందుకు తార్కాణం. ఇద్దరు ముగ్గురు చెప్పిందే వేదంలా భావిస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా చెప్పాలంటే త్రిమూర్తులుగా పిలవ బడ్డ వీరు ముందు రోజు అధినాయకత్వం ను కలిసి ఆ మరుసటి రోజు ఏమి తెలియనట్లుగా మరుసటి రోజు అధిష్టానం ఆమోదం కోసం అందరినీ వెంటబెట్టుకొని వెళుతుంటారు. మండలంలో నాలుగు సొసైటీలకు పేర్లను ఎంపిక చేసిన విధానమే ఉదాహరణగా చెప్పవచ్చు. మరుసటి రోజు ఏమీ తెలియదన్నట్లు కలరింగ్ ఇవ్వడము తోనే పాలకులు అసలు విషయం



బట్ట బయలై పోయింది. ఇలాంటి పనులు చేస్తున్న వీరితో వేగడం కన్నా, మనసు చంపుకొని టిడిపిలో కొనసాగడం అవసరమా ! అంటూ మరి కొందరు బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. భయంకో, భక్తికో ప్రస్తుతం టిడిపి క్యాడర్ బయటికి రాకుండా ఉన్నా ! ఈ అసమ్మతి స్థానిక సంస్థల ఎన్నికలు నాటికి లావాలా పెళ్ళు ఉబుకుతుందని తెలుస్తోంది. ఇదంతా బలంగా భావిస్తున్న వారు వెనక్కి తిరిగి చూసుకుంటే అసలు విషయాలు అర్థమై పోతాయని పలువురు సూచిస్తున్నారు. ఇప్పటి నుంచి ఎదిరించి చేసింది ఏముందని అనుకున్న వారు లేక పోలేదు. వీరందరూ స్థానిక సంస్థల ఎన్నికలు నాటికి ముప్పేట దాడికి సిద్ధంగా ఉన్నారని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఒక్క సొసైటీ పరిధిలోనే రెండు పంచాయితీలలో టిడిపికి ప్రాతినిథ్యం ఉండకుండా చేసేందుకు అసమ్మతులుఇప్పటినుంచే సమాయత్తం అవుతున్నా రంటే మరి మండలం లో పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. శాసనసభ ఎన్నికల నాటి నుండి నేటి వరకు టిడిపి నాయకత్వం అహంభావానికి పోయి తాను కూర్చున్న కొమ్మనే నరుక్కునే వరకు తెచ్చుకుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సేమ్ టూ సేమ్ శాసనసభ ఎన్నికల ముందు వైఎస్ఆర్ పార్టీ చేసిన తప్పిదాలను ఇప్పుడు తెలుగుదేశం పార్టీ చేస్తుందని ఇదంతా టీడీపీ పాలకుల స్వయంకృపారాధం గానే భావిస్తున్నారు. బెల్లం దగ్గర బెల్లం దగ్గర చీమలు చేరినట్లు అధికారం ఉందని గత్యంతరం లేని పరిస్థితిలో టిడిపిలో కొనసాగుతున్న వారూ లేక పోలేదు. ఇదంతా బలమని అనుకుంటే పొరపాటే అన్న వారూ ఉన్నారు. నివురు గొప్ప నిప్పులా లోలోన విషం కక్కుతున్న వీరందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులకు తామేంటో నిరూపించుకుని టిడిపిని చావు దెబ్బకొట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. రాగల కార్యం గంధర్వులు తీరుస్తారని పురాణాల్లో వినుంటాం. కాకపోతే పాలకుల కు జరగ బోయే కార్యంనకు స్థానిక సంస్థల ఎన్నికలే బుద్ధి చెబుతాయనడం అతిశయోక్తి కానే కాదు.

## భీమిలిలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





భీమునిపట్నం, జనవరి 03, మేజర్ న్యూస్ : జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం గా భీమిలి మండల విద్య శాఖ అధికారిణి లు ఏం. ఈ. ఓ. -1 శ్రీమతి ఏం. శివ రాణికి, ఏం. ఈ. ఓ. -2 శ్రీమతి ఏ . జయప్రదకి ఏపీ ఏం టి. ఎఫ్. భీమిలి యూనిట్ పక్షాన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంనకు ఏపీ ఏం. టి. ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ సి. హెచ్. అమర్నాథ్ నేతృత్వం వహించగా భీమిలి ఏపీ ఏం.టి. ఎఫ్. అధ్యక్షులు శ్రీ జి. దుర్గ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వై. ప్రతాప్ సింగ్, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కె. లీలమణి, వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ సి. హెచ్. అశోక్ పాల్గొనడం జరిగింది.

# పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాం

**పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్**



పార్వతీపురం, జనవరి 03,మేజర్ న్యూస్ :పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ జనవరి 03న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు.

పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించినారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) సంబధిత ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు వ్యతిరేకంగా సచివాలయ సిబ్బంది నిరసన

పాయకరావుపేట జనవరి 3 మేజర్ న్యూస్ :పాయకరావుపేట తహసిల్దార్ జి.సత్యనారాయణకు వ్యతిరేకంగా సచివాలయ సిబ్బంది నిరసన తెలిపారు. ఐవిఆర్ఎస్ పెన్షన్ ఫిర్యాదులు పై సత్యవరం గ్రామంలో అధికారులు



విచారణ నిర్వహిస్తున్న సమయంలో సచివాలయం 1 ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె.విజయరాజు పై తహసిల్దార్ దురుసుగా ప్రవర్తించడం తీవ్రంగా కలిచి వేసిందని సచివాలయం ఉద్యోగులు తెలిపారు.ఇటువంటి చర్యల వల్ల ప్రజలలో సచివాలయం ఉద్యోగుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని దీనిని సచివాలయ ఉద్యోగులు అందరూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.సచివాలయం ఉద్యోగుల ఆత్మ గౌరవం దెబ్బతినకుండా మరల ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిందిగా ఎంపీడీవో జయ ప్రకాష్ రావుకు సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం అందించారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

గాజువాక, మేజర్ న్యూస్: శాంతినగర్ కాలనీలో కొలువై ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసంలో పాశురం పురస్కరించుకొని స్వామివారికి ఈకే చారి దంపతులు హారతి రూపంలో దీపాలు వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు సత్యనారాయణ ఆచార్యులు మాట్లాడుతూ



19వ పాశురం, విశేష పాశురం దీనినే దీప పాశురం అంటారని అన్నారు. ఈరోజు భక్తులందరూ దీపాలు వెలిగించి స్వామివారికి హారతి రూపములో చూపించాలన్నారు. అనంతరం స్వామివారికి ప్రధాన అర్చకులు తిరుప్పావై చదివి వినిపించరు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఈ కే చారి , ఆలయ కమిటీ సభ్యులు సాయిబు నాయుడు, నరసింగరావు మాస్టారు, సత్యనారాయణ, కృష్ణారావు, గురునాథ్, సోమశేఖర్, మేడిశెట్టి ఉమామహేశ్వరావు, మోహిని, నాగలక్ష్మి, భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక

**వెలుగు బ్యాంకర్లతో సమావేశము నిర్వహించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

నర్సీపట్నం జనవరి 3 మేజర్ న్యూస్: వెలుగు డిపార్ట్మెంట్ మరియు బ్యాంకర్స్ తో స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్వాక్రా గ్రూపులు సభ్యులు తీసుకుంటున్న రుణాలు వారికి ఎంతవరకు ఉపయోగకరంగా ఉంటున్నాయో వారిని ప్రశ్నించారు. మహిళలను ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నియోజవర్గంలోని మండలాల్లో ఎన్ని గ్రూపులు ఉన్నాయో, వారు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తున్నారా అని బ్యాంకర్స్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణాలు వారికి ఆదాయం వచ్చేలా చిన్న తరహా పరిశ్రమలు పెట్టడానికి ప్రోత్సహించాలని అన్నారు.

సభ్యులకు సబ్బులు, షాంపులు, క్యాండిల్స్, పసుపు పొడి వంటి వివిధ ఉత్పత్తుల తయారీపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ పరిశ్రమలలో తయారుచేసిన వస్తువులను బ్రాండింగ్ చేసి, ఆన్లైన్ ద్వారా మరియు సూపర్ మార్కెట్లలో అమ్మే విధంగా ప్రోత్సాహం అందించాలని అన్నారు. వెలుగు డిపార్ట్మెంట్ బ్యాంకర్లు సమన్వయంతో డ్వాక్రా గ్రూప్



సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సూచనలు ఇచ్చారు. ఈ సమావేశం లో వెలుగు ఏరియా కో ఆర్డినేటర్, ఏ పి ఎమ్ లు, నాలుగు మండలాల ఎస్ బి ఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాడికొండ గ్రామ సచివాలయంలో దొంగతనం


గుమ్మలక్ష్మీపురం, జనవరి 3,(మేజర్ న్యూస్):మండలంలోని తాడికొండ గ్రామ సచివాలయం వద్ద ఉంచిన హ్యాండ్ బ్యాగ్ దొంగిలించబడినట్లు విఆర్ఓ పుష్పలత తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గురువారం తాడికొండ గ్రామానికి ఎంపీడీఓ, తదితర అధికారులు రావడంతో సచివాలయం వద్ద హ్యాండ్ బ్యాగ్ ఉంచి గ్రామం లోకి వెళ్లడం జరిగిందని, వచ్చి చూసేసరికి తన హ్యాండ్ బ్యాగ్ ఉంచిన ప్రదేశం వద్ద కనిపించలేదని, తోటి ఉద్యోగులను అడిగితే చూడలేదని చెప్పారని, హ్యాండ్ బ్యాగ్ వద్ద రూ.3వేలు నగదుతో పాటు పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బంగారు చైన్ బిళ్ళతో పాటు ఏటీఎం కార్డులు ఉన్నాయన్నారు. అందర్నీ అరా తీయడం జరిగిందని, కానరాలేదని ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## 48 గ్రామాల్లో పీసా ఎన్నికలు

గుమ్మలక్ష్మీపురం, జనవరి 3, (మేజర్ న్యూస్): గుమ్మలక్ష్మీపురం మండలంలోని 48 షెడ్యూల్ గిరిజన గ్రామాల్లో పీసా ఎన్నికలు నిర్వహించినట్లు గుమ్మలక్ష్మీపురం మండల అభివృద్ధి అధికారి ఎస్. సాల్మన్ రాజు తెలిపారు. మరో రెండు రోజుల్లో మండలంలోని మొత్తం షెడ్యూల్ గ్రామాల్లో ఎన్నికలు పూర్తి చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ఎటువంటి సంఘటనలు జరక్కుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బస్సు ప్రమాదంపై చర్యలు తీసుకున్న జోనల్ చైర్మన్ దొర

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ , జనవరి 3 :విజయనగరం జిల్లాలో మెంటాడ మండలం గుర్రమ్మవలస గ్రామ సమీపంలో శుక్రవారం ఆర్టీసీ బస్సు బోల్తా పడ్డ ప్రమాదంపై విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు ఆయన డిపిటీవో అప్పలనారాయణ,ఈడి విజయ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడి ప్రమాదం జరగడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ ప్రయాణికులకు అత్యవసరంగా చికిత్స అందించాలని ఆయన ఆదేశించారు.ఆసుపత్రికి తీసుకెళ్లే దగ్గర నుంచి వారికి చికిత్స అందించే వరకు ఆర్టీసీ అధికారులు



అన్నీ దగ్గరుండి చూడాలని జోన్ చైర్మన్ సూచించారు. మిగతా ప్రయాణికులకు ఎవరికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యస్థానాలకు చేరేలా ఏర్పాట్లు చేయాలని చైర్మన్ దొర ఆదేశించారు.

# విద్యుత్ రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

**ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనాలి..ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ**

నర్సీపట్నం జనవరి 3 మేజర్ న్యూస్: 2025-26 ఆర్థిక సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు మరియు రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ వ్యక్తిగతంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారు 07-01-2025, 08-01-2025 తేదీలలో ఎ-కన్వెన్షన్ సెంటర్, బృందావన్ కోలనీ, విజయవాడ నుండి మరియు 10- 01-2025 తేదీలో సమావేశ మందిరం, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయం, కర్నూలు నుండి నిర్వహిస్తున్నారు. బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ ఉదయం 10.30 గం. నుండి మధ్యాహ్నం 01.00 గం. వరకు వ్యక్తిగతంగా మరియు మధ్యాహ్నం 2.00 గం. నుండి సాయంత్రం 4.30 గం. వరకు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో జరుగుతుంది అని ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తెలిపారు.

ప్రజలు తమ అభిప్రాయాలను / అభ్యంతరాలను / సూచనలను వ్యక్తిగత హాజరు ద్వారా గాని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గాని తెలియజేయవచ్చు. ఇందుకోసం చీఫ్ జనరల్ మేనేజర్, రెగ్యులేటరీ అఫైర్స్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్., విశాఖపట్నం వారి దగ్గర ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యతా క్రమంలో గౌరవ విద్యుత్ నియంత్రణ మండలి వారు పిలవడం జరుగుతుంది.కొత్తగా నమోదు చేసుకోదలచిన వారు దగ్గరలోని విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో లేదా సర్కిల్ కార్యాలయంలో వారి పేరు మరియు ఏ విధంగా పాల్గొంటారో నమోదు చేసుకోవచ్చును. ముందుగా నమోదు చేసుకున్న వారిని అనుమతించిన తరువాత కొత్తగా నమోదు చేసుకున్న వారికి సమయానుసారం గౌరవ విద్యుత్ నియంత్రణ మండలి వారిచే అవకాశం కల్పించబడుతుంది.



## డిఎంహెచ్ఓగా భాస్కరరావు బాధ్యతలు స్వీకరణ



పార్వతీపురం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ : పార్వతీపురం మన్యం జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి గా డాక్టర్ ఎస్. భాస్కరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఈయన విజయనగరం డిఎంహెచ్ఓ గా పనిచేసారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు,వైద్యులు,సిబ్బంది ఆయనకు ఆరోగ్య కార్యాలయంలో పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.సీతంపేట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కె. విజయపార్వతి ఇంతవరకు డిఎంహెచ్ఓ గా విధులు నిర్వహించారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ వైద్య సేవలు అందజేయాలని, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకు వచ్చేలా కృషి చేయాలని డిఎంహెచ్ఓ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో డిఐఓ డా.నారాయణరావు,డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.పద్మావతి,ప్రోగ్రాం అధికారులు డా.జగన్మోహన్, డా.రఘు, డా.వినోద్, డా.విజయమోహన్, డా.శ్రీధర్,ఆఫీసు సూపరింటెండెంట్ కామేశ్వరరావు,ఎన్జీఓ ప్రెసిడెంట్ కిషోర్,ఆరోగ్య కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.